# డిటెక్టివ్ ఖదలు

# ఆఫ్రికా యాత్రికుడి హత్య

## ఎలెరీ క్వీన్

గత సంచిక తరువాయి

### జరిగిన కథ

క్రిమినాలజీలో లెక్చర్లిచ్చేందుకు ప్రఖ్యాత డిటెక్టివ్ ఎలెరీక్వీన్‌ని ఆహ్వానించింది హార్వర్డుయూనివర్శిటీ. జాన్ బరోస్, వాల్టర్ క్రేవ్ అనే ఇద్దరు కుర్రాళ్ళని మాత్రం తన స్టూడెంట్స్‌గా ఎంపిక చేసుకున్నాడు ఎలెరీ. మిస్ ఇక్త్రార్వే అనే లేడికళ్ళ సుందరాంగి పిలవని పేరంటంగా ఆ స్టూడెంటు గ్రూపులోకి దూరిపోయింది. అపరాధ పరిశోధనలో ప్రాక్టికల్స్ నేర్పించడానికి తన శిష్యబృందాన్ని, వాస్తవంగా హత్య జరిగిన ప్రదేశానికి బయల్దేరదీశాడు ఎలెరీ. తర్వాత

"చూశావా! అప్పుడే నీకు బెదురు పుట్టుకొచ్చేసింది. ఈ హత్యకేసు మీ అందరికీ ఓ పరీక్షలాంటిది. వాస్తవంగా కేసు పరిశోధించాల్సి వచ్చినప్పుడు మీరంతా ఏం చేస్తారో నాకు చూడాలనుంది. మిస్ ఇక్త్రార్వే, నీకు ఇంతకంటే మంచి డ్రెస్సు వేసుకోవడం అలవాటు లేదా?"

"సర్?"

"ఠట్ ఠట్. ఇలాగైతే నువ్వక్కడ శవాన్ని చూసి మూర్ఛపోతావ్."

ఆమె మొహం ఎర్రబడింది.

"హత్య జరిగిన చోట స్పోర్ట్స్ డ్రెస్ బావుండదా సార్?" అడిగింది. ఎలెరీ గుర్రుమంటూ చూడ్డంతో గబగబా మళ్ళీ అంది. "కింద లాకర్ రూంలో నాకు మంచి డ్రెస్సుంది సార్.. క్షణంలో వచ్చేస్తాను."

ఎలెరీ ఠపీమంటూ హ్యాటు నెత్తికి తగిలించుకున్నాడు. "అయిదు నిముషాల్లో మీరంతా ఆర్ట్స్ బిల్డింగు బయట నన్ను కలుసుకోవాలి. మిస్ ఇక్త్రార్వే. అయిదంటే అయిదు నిముషాలు" అంటూ చేతికర్రందుకుని అచ్చం ప్రొఫెసర్ లాగే దర్పంగా బయటికి నడిచాడు. ఎలివేటర్లో కిందికి దిగేసి రాతిమెట్ల వెంబడి ఆ బిల్డింగులోంచి బయటికొచ్చి పడ్డాకగానీ అతను తేలిగ్గా వూపిరి పీల్చుకోలేక పోయాడు.

'ఈ రోజు చాలా బావుంది' క్యాంపస్‌లోకి నడుస్తూ అనుకున్నాడతను.

అవును, ఈ రోజు నిజంగా చాలా బావుంది.

ఫెన్విక్ హోటల్ పోలీసుల్తో, పత్రికా విలేకరులతో కిటకిటలాడిపోతోంది. ఏం జరుగుతోందో చూడ్డానికి హోటల్లో బసచేసిన వారంతా ఒకేచోట గుమిగూడారు.

సార్జెంటు వెలీ హోటలు గుమ్మం దగ్గర నిలబడ్డాడు. ఇన్స్‌పెక్టర్ క్వీన్‌కి కుడిచెయ్యిలాంటి వాడతను. బయటి వాళ్ళెవర్నీ లోనికి వెళ్ళనీయకుండా కోటగోడలా అడ్డుతగులుతున్నాడు.

అతని పక్కనే ఎత్తుగా వున్న ఓ మనిషి ఆందోళన నిండిన మొహంతో నిలబడి వున్నాడు. వైట్ లైనెన్తో బ్లూ కలరు సూటు ధరించాడతను. మెడకు బౌ—టై కట్టుకున్నాడు.

"వీరు మిస్టర్ విలియమ్స్. ఈ హోటల్ మేనేజర్" ఆ మనిషిని ఎలెరీ క్వీన్‌కు పరిచయం చేశాడు సార్జెంటు వెలీ.

ఎలెరీకి షేక్ హాండిచ్చాడు విలియమ్స్.

"నాకిదంతా ఏం అర్థం కావడం లేదు. అంతా అయోమయంగా ఉంది. మీరు పోలీసు వారి ఇలా కానా?" అడిగాడు.

ఎలెరీ అవునన్నట్టు తలాడించాడు.

అతని శిష్యబృందం రక్షణకోసం అన్నట్టుగా దాదాపు అతన్ని అతుక్కుపోతున్నారు. అక్కడి వాతావరణం భీతావహంగా ఉంది. యూనిఫాం వేసుకున్న హోటలు సిబ్బంది మొహాలు పాలిపోయి కనిపిస్తున్నాయి. మునిగిపోతున్న ఓడ సిబ్బందిలా అవుపిస్తున్నారు వాళ్ళు.

"ఇన్స్‌పెక్టరు గారి ఆర్డరు ప్రకారం బయటి వాళ్ళెవర్నీ మేము లోపలికి వెళ్ళనివ్వలేదు. లోపలున్నవాళ్ళని బయటకి రానివ్వలేదు. హత్య జరిగిన విషయం తెలిశాక ఇంత సేపటికి మిమ్మల్ని మాత్రం లోపలికి వెళ్ళనిస్తున్నాం. వీళ్ళతో ఇబ్బంది వుండదుగా?" ఆ ముగ్గురు స్టూడెంట్స్‌నీ వేలుపెట్టి చూపిస్తూ అడిగాడు సార్జెంటు వెలీ.

"వీళ్ళు మనవాళ్ళే. నాన్న గారెక్కడ? హత్యాస్థలంలో వున్నారా?" అన్నాడు ఎలెరీ.

"థర్డ్‌ఫ్లోర్. రూం నెంబర్: 317" చెప్పాడు సార్జెంటు.


"కమాన్ స్టూడెంట్స్. మరీ అంత వర్రీపైపోకండి. ఇదంతా క్రమంగా మీకే అలవాటైపోతుంది. ఏదీ, మొహాలు పైకెత్తండి" చేతికర్ర నిటారుగా లేపుతూ అన్నాడు ఎలెరీ.

ఆ ముగ్గురి మొహాలు కళావిహీనంగా వున్నాయి. ముగ్గురూ కూడబలుక్కుని ఒకేసారి బుర్రూపారు.

ఎలివేటరు నిండా పోలీసులే వున్నారు. వాళ్ళతో కలిసి పైకి వెళ్తుండగా మిస్ ఇక్త్రార్వే పిసలైన డిటెక్టివ్‌లా కనిపించడానికి పడుతున్న తిప్పలు ఎలెరీ గమనించాడు.

అమ్మాయిగారికి తగిన శాస్తి జరగబోతోంది. పిలవని పేరంటంగా తన స్టూడెంటు గ్రూపులో దూరిపోతుందేం! శవాన్ని చూడగానే బేరుమంటుంది.

ఎలివేటరు ఆగుతూనే వాళ్ళు కారిడార్లోకి నడిచారు. రూం నెంబరు 317 గుమ్మం దగ్గరే వాళ్ళకు ఎదురొచ్చాడు ఇన్స్‌పెక్టర్ క్వీన్. పిట్టల్లాంటి



## దాదాహయాత్

## డాక్టరవ్వాబోయి...

"గతంలో ఏ తారనడిగినా 'డాక్టర్ అవ్వ బోయి యాక్టరయ్యాను' అనడం అలవాటుగా వుంది.

అయితే మనీషా కొయిరాలా మాత్రం నేపాల్ నుంచి నిజంగా డాక్టరవ్వాలని బొంబాయి వచ్చి యాక్టరై కూచుంది. అలాగే కరిష్మాకపూర్ గ్రాడ్యుయేషన్ అయిన తరువాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదువుదామనుకుని నెల తిరక్కముందే యాక్టరై కూచుంది.



మనిషి. ఎలెరీకి స్వయానా కన్నతండ్రి ఆయన. కొడుక్కి మల్లేనే తండ్రి కళ్ళు కూడా మహా చురుగ్గా వున్నాయి.

మిస్ ఇక్త్రార్పే ఆ గదిలోకి ఓసారి భయం భయంగా తొంగి చూసింది. ఓరకంటితో ఆ విషయం గమనించిన ఎలెరీ వస్తున్న నవ్వాపుకుంటూ తన శిష్యబృందాన్ని తండ్రికి పరిచయం చేశాడు. తర్వాత ఆ ముగ్గుర్నీ లోనికి రానిచ్చి వెనకనుంచి తలుపు మూశాడు. ఆ తర్వాత ఓసారి రూమంతా కలయ చూశాడు.

తివాచీ మీద ఓ శవం పడుంది.

నీళ్ళలోకి డైవ్ చేయబోతున్నట్టు ఆ శవం చేతులు రెండూ ముందుకు పడున్నాయి. బకెట్లతో ఒలకబోసినట్టు రక్తంతో తలంతా తడిసిపోయింది. వెంట్రుకల్ని తడుపుతూ బుజాలమీదికి జారింది రక్తం.

మిస్ ఇక్త్రార్పే ఆ దృశ్యం చూస్తూనే నీరసంగా మూలిగింది. ఆమె పిడికిళ్ళు భయంతో బిగుసుకున్నాయి. మొహం తెల్లగా పాలిపోయింది.

క్రేన్, బరోస్ అతికష్టం మీద వూపిరి పీల్చుకోగలుగుతున్నారు.

"మైడియర్ స్టూడెంట్స్, అదిగో శవం" అని వాళ్ళతో చెప్పి తండ్రివైపు తిరిగాడు ఎలెరీ. "డాడీ, ఇప్పటిదాకా తెలిసిన వివరాలేమిటి?" అనడిగాడు.

ఇన్స్‌పెక్టర్ క్వీన్ నిట్టూర్చాడు.

"హతుడి పేరు ఆలివర్ స్పార్గో. వయసు నలభై మూడు సంవత్సరాలు. రెండేళ్ళ క్రితం భార్యను వదిలేశాడు. ఓ పెద్ద ఎక్స్‌పోర్టింగ్ కంపెనీలో మర్కెంటైల్ ట్రావెలర్‌గా పనిచేసేవాడు. ఓ ఏడాది పాటు దక్షిణాఫ్రికాలో వుండి తిరిగొచ్చాడు.

"అక్కడ స్థానికుల్తో ఇతనికి సరిపడేది కాదు. ఎందర్నో దగా చేసి నిలువునా ముంచేశాడు. అక్కడి శ్వేతజాతీయులు ఇతన్ని బహిష్కరించారు. ఆ విషయం కొన్నాళ్ళ క్రితం ఇక్కడ న్యూయార్క్ పేపర్లు కూడా రాసాయి.

"ఆఫ్రికా నుంచి దిగుతూనే రెండు వారాల క్రితం ఇదే హోటల్లో ఇదే ఫ్లోర్‌లో గది తీసుకున్నాడు. తర్వాత బంధువుల్ని చూసి వస్తానని విమానంలో షికాగో వెళ్ళాడు. ఈ ఉదయమే తొమ్మిదిన్నర గంటలకు షికాగో నుంచి మళ్ళీ విమానంలో తిరిగొచ్చాడు. తర్వాత ఈ గది వదిలిపెట్టి ఎక్కడికీ వెళ్ళలేదు. పదకొండున్నరకు ఈ ఫ్లోరు పనిమనిషి అగథా రాబిన్స్ అనే ఆవిడ ఈ గదిలోకొచ్చి శవాన్ని చూసింది" అన్నాడు: హతుడికి తగినశాస్తి జరిగిందనే భావం ఆయన మొహంలో కనిపిస్తోంది.

"ఆధారాలేమైనా దొరికాయా?" అడిగాడు ఎలెరీ.

ఇన్స్‌పెక్టర్ క్వీన్ భుజాలెగరేశాడు.

"స్పష్టంగా చెప్పలేం. ఇతని గత చరిత్ర ఏమైనా — నలుగురితో మాత్రం కలివిడిగానే వుండేవాడు. ఇక్కడ ఇతనికి శత్రువులు కూడా ఎవరూ లేరు. ఓడ దిగినప్పట్నుంచీ ఇతనేమేం చేశాడో ఆ వివరాలన్నీ తెలిశాయి. వాటిలో అనుమానించదగ్గ అంశాలేం లేవు.

"పోయినసారి ఆఫ్రికా వెళ్ళేముందు భార్యను వదిలేసి మరో బంగారు జుట్టమ్మాయితో ఎఫైర్ పెట్టుకున్నాడు. రెండు నెలలు ఆ అమ్మాయితో గడిపాక ఆఫ్రికా వెళ్ళాడు. అయితే తనకూడా ఆ అమ్మాయిని తీసుకెళ్ళలేదు. ఆమెనీ వదిలేశాడు. ఆడపిల్లల్ని నమ్మించి మోసం చేసే రకం. అతని భార్యనీ, ఆ బంగారు జుట్టమ్మాయినీ మేము ప్రశ్నించాం" అన్నాడు.

"ఎవరెవర్ని అనుమానిస్తున్నారు?"

ఇన్స్‌పెక్టర్ క్వీన్ తివాచీ మీద పడున్న శవంకేసి మూడీగా చూశాడు.

"వెల్, అనుమానితులెవరో నువ్వే ఎంచుకో, ఆ బంగారు జుట్టమ్మాయి ఈ ఉదయమే ఇతన్ని కలుసుకోవడానికి వచ్చింది. ఆమె పేరు జేన్ టెరిల్. స్పార్గో ఫలానా ఓడలో దిగుతున్నాడని బహుశా పేపర్లలో చూసి వుంటుంది. అతను ఎక్కడున్నాడో వేటాడి రెండువారాల క్రితం ఈ హోటల్ చేరుకుంది.

"ఆ సమయంలో స్పార్గో షికాగోలో వున్నాడు. ఇక్కడ విచారిస్తే అతనీ ఉదయానికి తిరిగి వస్తాడని తెలిసింది. ఆ ప్రకారం ఈ ఉదయం 11.05కి ఆమె మళ్ళీ ఇక్కడికొచ్చింది. రూం నెంబరు కనుక్కుని ఆమె పైకి రావడం లిఫ్టుబోయ్ చూశాడు.

"ఆ తర్వాత తనెప్పుడు తిరిగి వెళ్ళిపోయిందో ఎవరికీ తెలీదు. తలుపు తడితే ఎవరూ పలకలేదట అందుకని ఎలా వచ్చిందో అలాగే తిరిగి వెళ్ళిపోయిందట. అలాగని మేము ప్రశ్నించినపుడు చెప్పింది. ఆఫ్రికా నుంచి దిగింతర్వాత అతన్ని ఒక్కసారి కూడా కళ్ళతో చూడలేదట. అదీ ఆమె చెబుతున్న కథ."

మిస్ ఇక్త్రార్పే ఆయన చెప్పిందంతా విన్నాక ఇబ్బందిగానే శవాన్నోసారి ఆపాదమస్తకం పరిశీలనగా చూసింది. తర్వాత ఆ గదిలో వున్న మంచం చివర బైఠాయిస్తూ హేండ్ బేగ్ తెరిచింది.

"మరైతే అతని భార్య ఏమంటుంది సార్?" ముక్కుకి పౌడరు పూసుకుంటూ గొణుగుతున్నట్టుగా అడిగింది.

ఆమె లేడికళ్ళలో ఏదో మెరుపు కనిపిస్తోంది. ఆమెకేదో బ్రహ్మాండమైన అయిడియా తట్టేసిందనడం నిర్వివాదాంశం. అదేమిటో బయట పెట్టకుండా వుంచేందుకు వీరోచితంగా ప్రయత్నిస్తోంది.

"భార్యా? ఆవిడ గారు ఎంతమటుకు నిజం చెబుతోందో ఆ భగవంతుడికే తెలియాలి. కనీసం తన భర్త ఆఫ్రికా నుంచి తిరిగొచ్చాడనే విషయం కూడా తనకు తెలియదంటుంది. ఈ ఉదయం ఎక్కడున్నావని అడిగితే షాపింగు చేస్తున్నానని సమాధానం చెప్పింది" అన్నాడు ఇన్స్‌పెక్టర్.

ఆ గది చాలా చిన్నది. రూప విహీనంగా వున్నది. ఓ మంచం, దుస్తులుంచుకోవడానికో అలమారా, ఓ బీరువా, టేబుల్, రాతబల్ల, కుర్చీ, చలికాచుకునే పొయ్యిగూడు, బాత్‌రూంలోకి వెళ్ళడానికి వీలుగ తెరచిపెట్టిన తలుపు— ఇవి తప్ప ఆ గదిలో మరింకేం లేవు.

ఎలెరీ ఆ శవం పక్కనే మోకాళ్ళ మీద కూలబడ్డాడు.

క్రేన్, బరోస్ లిద్దరూ మొహాలు సీరియస్‌గా పెట్టుకు చూస్తున్నారు.

ఎలెరీ శవాన్ని ఇవతలికి తిప్పి కీళ్ళ దగ్గర పరిశీలించి చూశాడు. రిగస్ మార్టిస్ ప్రభావం వల్ల శవం బిరబిగుసుకుంటోంది.

"ఇక మనం పరిశోధన ప్రారంభిస్తున్నాం. మీరంతా ఏమేం చూడగలుగుతున్నారో ఒక్కొక్కరూ నాతో చెప్పాలి. మిస్ ఇక్త్రార్పే, నీదే మొదటి ఛాన్స్" అన్నాడతను.

అతనామాట చెప్పడంతోనే మిస్ ఇక్త్రార్పే ఒక్కసారిగా ముందుకు దూకేసి శవం చుట్టూ పరిగెత్తింది. తర్వాత ఆమె ఊపిరి వెచ్చగా ఎలెరీ మెడకు సోకింది.

''ఏం, నీకేం అర్థం కావడం లేదా? ఇక్కడ గమనించడానికి చాలా విశేషాలున్నాయి'' అన్నాడు ఎలెరీ.

మిస్ ఇక్త్రార్పే పెదాలు తడుపుకుంది.

''హతుడి దుస్తులు మామూలుగా వున్నాయి. కాళ్ళకు స్లిప్పర్లు వేసుకున్నాడు. లోపల— సిల్కు అండర్‌వేర్ తొడుక్కున్నాడు'' అంది నూతి లోంచి వస్తున్నట్లుగా వున్న గొంతుతో.

''అవునవును. నల్లని మేజోళ్ళు కూడా వేసుకున్నాడు. టైలరు లేబిళ్ళని బట్టి బట్టలు సొత్రాఫికాలో కుట్టించాడు'' అన్నాడు ఎలెరీ.

''చేతికి రిస్టువాచీ కూడా ఉంది. 10.20కి వాచీ ఆగిపోయింది'' చెప్పిందామె.

''గుడ్'' అంటూ ఇన్స్‌పెక్టరు వైపు తిరిగాడు ఎలెరీ. ''డాడీ, డాక్టరు శవాన్ని చూశాడా?'' అడిగాడు.

''చూశాడు. స్ప్రార్గో పదకొండు— పదకొండున్నర గంటల మధ్య చనిపోయాడు'' అన్నాడు ఇన్స్‌పెక్టర్ క్వీన్.

మిస్ ఇక్త్రార్పే కళ్ళు మెరుస్తున్నాయ్.

''అంటే, దానర్థం......'' అంటూ గబగబా ఇంకేదో చెప్పబోయింది.

''ఆగాగు. అలా తొందరపడి ఏ నిర్ణయానికీ వచ్చేయకూడదు. సరే, నువ్వు చెప్పింది చాలుగానీ ఇక క్రేన్ వంతు. నువ్వేమంటావ్ క్రేన్?'' అన్నాడు ఎలెరీ.

క్రేన్ శవం చేతి గడియారం వైపు చూపించాడు.

''ఇతను కిందపడ్డప్పుడు గడియారం ఆగిపోయింది. గడియారం తోలు పట్టా కున్న రెండో రంధ్రం దగ్గర గీత పడ్డది. క్లిప్పు ముల్లు అందులోనే వుంది కాబట్టి గీత దానివల్ల పడుండవచ్చు. అయితే మూడో రంధ్రం దగ్గర కూడా అలాంటి గీతే మరింత లోతుగా పడ్డది'' అన్నాడు.

''ఎక్సలెంట్... ఇంకా?''

''ఎడం చెయ్యంతా రక్తంలో తడిసింది. అయితే అరచేతికుండాల్సిన రక్తం మాత్రం తుడుచుకుపోయింది. అంటే, కిందపడే ముందు ఇతను రక్తం నిండిన చేత్తో ఏదో పట్టుకున్నాడన్న మాట. అందుకే అరచేతికి వుండాల్సిన రక్తం తుడిచిపెట్టుకుపోయింది. దాన్ని బట్టి రక్తం మరకలు అంటిన వస్తువేదో ఈ గదిలో వుండాలి'' చెప్పాడు క్రేన్.

''క్రేన్, అయాం ప్రౌడాఫ్ యూ. అలాంటి వస్తువేమైనా దొరికిందా డాడీ?'' అడిగాడు ఎలెరీ.

ఇన్స్‌పెక్టర్ క్వీన్‌కి కూడా ఆ విషయం ఆసక్తి కలిగించింది. క్రేన్ వంక ప్రశంసా పూర్వకంగా చూశాడు.

''గుడ్‌వర్క్ మైబోయ్'', అంటూ ఎలెరీ వైపు తిరిగాడు. ''లేదు అలాంటి వస్తువేం దొరకలేదు. హంతకుడు ఆ వస్తువును తీసుకువెళ్ళి వుండాలి'' అన్నాడు.

''బరోస్, నువ్వేమైనా చెప్పగలవా?'' అన్నాడు ఎలెరీ.

బరోస్ గబగబా గుటకలు మింగాడు.

''తలమీద తగిలిన దెబ్బల్ని చూస్తుంటే ఏదో బరువైన వస్తువుతో చాలాసార్లు కొట్టివుండాలని తెలుస్తోంది. రగ్గు అడ్డదిడ్డంగా పడుంది కాబట్టి హత్య జరిగేముందు హంతకుడితో హతుడు పెనుగులాడి వుండవచ్చు. పోతే, మొహం...''

''ఆహా, అయితే నువ్వు శవం మొహాన్ని కూడా పరిశీలించావన్న మాట. వెరీగుడ్. చెప్పు'' అన్నాడు ఎలెరీ.

''మొహం ఫ్రెష్‌గా షేవింగ్ చేసినట్టుంది. చెంపల మీద పౌడరంతా కనిపిస్తూనే ఉంది. బాత్రూంలో షేవింగ్ చేసుకొని వుంటాడు. అక్కడ పరిశీలిద్దామా సార్?'' అన్నాడు బరోస్.

మిస్ ఇక్త్రార్పే మండిపోతున్నట్టుగా చూసింది.

''నేనా విషయం ముందే గమనించాను. కానీ, మీరు నాకు చెప్పడానికి ఛాన్సివ్వలేదు....... పౌడరు స్మూత్‌గా పట్టించాడు. ఎక్కడా ఎక్కువ తక్కువలు లేవు'' అంది.

ఎలెరీ శవం ముందు నుంచీ లేచి నిలబడ్డాడు.

''ఆహా! నువ్వు నిజంగా షెర్లాక్‌హోమ్స్ కావల్సిందానివి...... ఆయుధం సంగతేమిటి డాడీ?'' అన్నాడు.

''రాళ్ళు కొట్టడానికి ఉపయోగించే బరువైన సుత్తి. చాలా మోటుగా తయారైంది. స్ప్రార్గో దాన్నేదో ఆఫ్రికన్ క్యూరియోగా సేకరించి వుంటాడు. దాన్నతను బహుశా తన బ్యాగులో పెట్టుకొచ్చి వుండాలి. షికాగో నుంచి అతని ట్రంకుపెట్టె ఇంకా రాలేదు'' చెప్పాడు ఇన్స్‌పెక్టర్ క్వీన్.

ఎలెరీ తలాడించాడు.

మంచం మీద ఓ పిగ్‌స్కిన్ ట్రావెలింగ్ బ్యాగుంది. దాని పక్కనే ఓ కోటూ, ఓ ప్యాంటూ, ఓ షర్టూ నీటుగా అమర్చి వున్నాయి. మంచం కింద రెండు జలతల బూట్లున్నాయి.

ఎలెరీ చుట్టూ చూశాడు.

మంచం పక్కన కుర్చీ మీద మాసిపోయిన దుస్తులు పడున్నాయి. వాటి మీద ఎక్కడా రక్తం మరకలు లేవు.

''మేమా హత్యాయుధాన్ని ఇక్కడ్నించి తీసేశాం. అది రక్తంలో తడిసిపోయింది. హతుడి తల వెంట్రుకలు దాన్నిండా అంటుకున్నాయి'' చెప్పుకుంటూ వెళ్ళాడు ఇన్స్‌పెక్టర్. ''ఎక్కడా వేలిముద్రలు లేవు. వాటికోసం గదంతా ఫోటోలు తీయడం అయిపోయింది. కాబట్టి నువ్వేదైనా ముట్టుకోవచ్చు'' అన్నాడు.

క్రేన్, బరోస్ ఇంకా శవాన్ని పరిశీలిస్తూనే వున్నారు

ఎలెరీ ఆ వైపు కదిలాడు. మిస్ ఇక్త్రార్పే అతని వెనకే ఉంది.

బరోస్ కళ్ళు మెరుస్తున్నాయ్.

''ఇది చూడండి'' అంటూ అతను శవం రిస్టువాచీ తీసి దాని బ్యాక్ కేసు ఎలెరీకి విప్పి చూపించాడు. దాని లోపల అంటించి వున్న కాగితం ముక్క చించేసినట్టుగా ఉంది.

''ఇది చూస్తుంటే నాకేదో తడుతున్నట్లుగా వుంది'' అన్నాడు బరోస్.

''నువ్వేమంటావ్ క్రేన్?'' అన్నాడు ఎలెరీ.

వాచీ లోపలి మిషన్ని భూతద్దంతో పరిశీస్తున్న క్రేన్ లేచి నిలబడ్డాడు.

''ఇప్పుడేం చెప్పలేను. ఈ వాచీని ల్యాబ్‌కి తీసుకెళ్ళనివ్వండి, అప్పుడు చెబుతాను'' అన్నాడు.

''ఓ... నువ్వు కెమిస్ట్రీ స్టూడెంటువి కదూ. సరే, అలాగే కానీ. అయితే వాచీని మాత్రం తిరిగి ఇచ్చేయాలి సుమా'' అని చెప్పి తండ్రి వైపు తిరిగాడు ఎలెరీ.

(మిగతాది వచ్చేవారం)

## నేనెందుకు చెయ్యొద్దు?

ఇటీవల సంజయ్ కపూర్ దివ్యభారతితో కలిసి 'రాజా' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో తన సరసన 'దివ్యభారతి' హీరోయిన్‌గా బుక్ అయిన రోజునుంచి కనిపించిన వారికల్లా ఈ విషయం చెపుతున్నాడు.

'నా హీరోయిన్ 'టాబూ'తో అనిల్ కపూర్ కలిసి నటించగా లేనిది అనిల్ హీరోయిన్ దివ్యభారతితో కలిసి నేనెందుకు నటించరాదు?' అంటున్నాడు.

